# మీ బాధ్యత ఎంత?

బ్యాంకునుంచి వస్తూ హాల్లో దిగులుగా వాలుకుర్చీలో కూర్చున్న తండ్రిని, తనని చూడగానే కళ్లుతుడుచుకుంటు వంటింట్లోకి వెడుతున్న తల్లిని చూసి ఏదో జరగరానితే జరిగిందని అనుకుంది వసు కాళ్లు కడుక్కొని వంటింట్లోకి వెళ్లింది.

"ఏమైందిమ్మా? ఎందుకులా ఏడుస్తున్నావు?" కాఫీగ్లాసు అందుకుంటూ అడిగింది.

"శైలజపోయిందే" వింటూనే కుర్చీలోకి కూలబడిపోయింది. కొంత సేపు తలదిమ్మెక్కిపోయింది. అతి ప్రయత్నం మీద తనని తనుకూడదీసుకోగలిగింది.

"ఎప్పుడు? ఎలా? ఎవరు చెప్పారు?"

"నిన్న సాయంత్రం ఏడు గంటలకి సీరియస్‌గా ఉందని టెలిగ్రామ్ వచ్చిందట. వాళ్ల అమ్మ, నాన్న, అన్నయ్య ఎలా ఉన్నవాళ్లు అలాగే బయలుదేరి వెళ్లిపోయారుట. వాళ్లు వెళ్లేసరికే అంతా అయిపోయిందిట. నూతిలో పడిందిట పొద్దున్న పదకొండు గంటలకే దహనం చేశేశారుట. ఇంకా అక్కడెందుకని ఈ సాయంత్రానికల్లా వీళ్లు వచ్చేశారు."

"ఆత్మహత్య చేసుకుందా? అంత త్వరగా దహనం ఎలా చేశారు? పోలీసులు, కేసు అంతా జరుగుతుందిగా?"

"అంతా అల్లరవుతుందని వాళ్లు ఏదో తంటాలు పడ్డారట. పోలీసులదాకా పోకుండా చూసుకున్నారట."

నిజంగా శైలజ ఆత్మహత్య చేసుకుందా? లేకపోతే వాళ్లే ఏదైనా చేసి అలా చెప్తున్నారా?" గొణుగుతున్నట్టు అంది.

"వాళ్లన్నయ్య మురళికూడా అదే అంటున్నాడట. నూతిలోపారేసి ఇలా చెప్తున్నారు. డబ్బుతో అందరి నోళ్లు మూయిస్తున్నారని, వాళ్లని అంత తేలికగా వదలనని, విషయాన్నీ తెలుసుకుని కేసుపెట్టి వాళ్లని జైల్లో వేయిస్తానని ఊగిపోతున్నాడట."

"శైలజ కూతుర్నేం చేశారు? ఆ పసిపిల్ల ఎక్కడుంది?"

"ఎక్కడుంటుంది? అక్కడే వుంది. ఆ విషయాలన్నీ నెమ్మదిగా తేలాలి. ఇందాకే సీతాపతిగారు వచ్చి చెప్తే నాకాళ్లాడలేదు. మీనాన్న వెళ్లివచ్చారు. ఆ తల్లితండ్రుల శోకం చూడ శక్యం కాలేదన్నారు. ఎలాగోలా వెళ్లాలి. నువ్వు వచ్చాక ఇద్దరం కలిసి వెళ్దామని చూస్తున్నాను. కాఫీ తాగు, వెళ్లివద్దాం, ఏకంగా స్నానంచేసి బట్టలు మార్చుకుందువుగాని" హెచ్చరించింది సుందరమ్మగారు.

అక్కడికి వెళ్లేసరికి ఇల్లంతా శోకమయమై ఉంది. పరామర్శించడానికి అప్పటికే బంధువులు. స్నేహితులు చాలా మంది వచ్చారు. శైలజ తల్లిదండ్రులు అన్నా వదినెలు, చెల్లెళ్లు ఏడుస్తూనే తమని ఓదారుస్తున్న వాళ్లతో మాట్లాడుతున్నారు. శైలజ ఎంతమంచిదో, ఎంత తెలివైందో, ఆ అమ్మాయిపెళ్లి ఎంత ఘనంగా చేశారో, అత్తవారింట్లో ఎన్నికష్టాలు పడిందో, వాళ్ల అత్తగారు భర్తవాళ్లు ఇప్పుడెలా దొంగ ఏడుపులు ఏడుస్తున్నారో వర్ణించి, వర్ణించి చెప్తున్నారు. వింటున్నవాళ్లలో పరామర్శ సానుభూతికన్నా కుతూహలం ఎక్కువగా ఉందా అనిపించింది వసుధకి. అందరి దగ్గరా తలో



డి. విద్యేశ్వరి



కొంచెం సేపు కూర్చుంది. శైలజ తల్లి వ  వని
చూస్తూనే "నీ స్నేహితురాలు చూశావ  నా
కడుపులో ఎంత చిచ్చుపెట్టిపోయిందో" అ  యా
బావురుమంది. సుందరమ్మగారు ఆవిడ  క్క
నే కూర్చుని ఓదారుస్తుంటే, ఏం మాట్లా  లో
డచక మౌనంగా ఉండిపోయింది వసుధ.  ంత
సేపటికి నెమ్మదిగా లేచి బయటకు వచ్చిం  .

శైలజ లేకపోవటం ఏమిటి? వీళ్లంతా  డు
స్తున్న ఏడుపులో నిజంగా దుఃఖమే  ంచా
లేక తప్పు చేశామేమో అన్న భావం  ాళ్ల
నీ. ఇలా ఏడిపిస్తోందా? అసలు శైలజ  లా
అర్థాంతరంగా చచ్చిపోవటానికి బాధ్యులె  రు?
వసుధ తలలో అనేక ఆలోచనలు గి  వతి
రగటం మొదలు పెట్టాయి. పరామర్శ  ర్య
క్రమం పూర్తయి, ఇల్లు చేరి స్నాన  సి,
తలార బెట్టుకుంటుంటే శైలజ గురించే  లో
చించసాగింది.

వసుధకి, శైలజకి బస్‌స్టాండ్‌లో పరి  ుం
లిసింది. వసుధ కొత్తగా బ్యాంక్ ఉద్యో  లో
చేరింది. అప్పటికే సంవత్సరంనించి  లజ
ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తోంది.  ిరా
కంబరంగా నీట్‌గా, పెద్దజడతో, ఆకర్ష  య
మైన చిరునవ్వుతో ఉన్న శైలజతో వ  ధకి
త్వరగానే స్నేహం కలిసింది. క్రమంగా ఇ  రూ
ఆత్మీయులయ్యారు. వారితోపాటు కుటు  బస
మ్బాలకి కూడా పరిచయం ఏర్పడింది. అ  ుడే
శైలజ పెళ్లి ప్రయత్నాలు తీవ్రంగా సా  ంతు
న్నాయి. మొదట్లో రెండు మూడు సంబం  ాలు
తప్పిపోయినా శైలజ పెద్దగా పట్టించుకు  ట్టు

కన్పించలేదు. తామిద్దరిమధ్యా చర్చలూ జరగలేదు. ఏవిషయమైనా స్వంతమైనప్పుడు ఎవరికైనా వారే చెప్తే తప్ప రెండో వాళ్లకి గుచ్చి గుచ్చి అడిగే అలవాటు ఇద్దరిలోనూలేదు. వరసగా సంబంధాలు తిరిగిపోవటం, త పెళ్లిగురించి తల్లిదండ్రులు బెంగపడటం, చెల్లెళ్లు ఎదిగిరావటం శైలజలో అధైర్యాన్ని కలిగించాయి. ఒక్కొక్కసారి తన భయాలని బయటపెట్టేది. ఒక్కొక్కసారి "అసలు పెళ్లే చేసుకోకపోతేనేం ఉద్యోగం చేసుకుని బతకలేమా" అనేది, మళ్లీ అంతలోనే "అమ్మో ఇంట్లోవాళ్లు ఊరుకుంటారా? లోకం బతకనిస్తుందా" అని బెంబేలెత్తిపోయేది. వసుధకి చేతనైనట్టు ధైర్యం చెప్పేది, నిజంగా పెళ్లి చేసుకోకుండా ఉండగలగటం సాధ్యమా, కాదా అనే ఆలోచన తనకి తెగేదికాదు.

"నీకేం తల్లీ, మీ బావ ఫారిన్ నించిరాగానే నీ పెళ్లయిపోతుంది. హాయిగా వర్ధించిన విస్తరి నీ జీవితం" అంటుండేది శైలజ.

"సర్లే ఆ బావని చూసి ఆరేళ్లు అయింది. తిరావచ్చాక ఆ దొరగారికి ఈ దేశవాళీ నాటు సరుకు నచ్చుతుందో లేదో" జరిగితే తన పెళ్లి విషయం ఏం ఆలోచించాలి, ఎలా చెయ్యాలి అనే ప్రశ్నలు వసుధ మతిపోగొట్టేవి. ఆ సమయంలో ఒక సంబంధంవచ్చింది శైలజకి. పెళ్లిచూపులకి వచ్చాడు. వ్యవహారం అంతా తల్లి నడిపింది. కూతురు వేయవలసిన ప్రశ్నలు వేసింది. మగవాళ్లు "ఆ వూ"లతో గడిపారు. ఇవన్నీ కాదుగానీ "అమ్మాయిని కుర్చీలో కాకుండా చాపమీద కూర్చోబెట్టండి" అని అబ్బాయి తల్లి అన్నది విన్నప్పుడు మాత్రం వసుధ భయపడింది.

"అతనేమైనా మాట్లాడాడా? ఎలా ఉన్నాడు?" శైలజని అడిగింది.

"ఏంమాట్లాడలేదు. వాళ్లు ఒకటే చూపులతోను, మాటలతోను గుచ్చుతూంటే ఎలాచూసేది. ఒక్కసారి తలెత్తి చూశాను. బాగానే ఉంటాడనుకుంటా. అయినా ఇప్పుడు అనుమానం వస్తోంది. నేను అతన్ని చూశానా, వాళ్ల అన్నయ్యని చూశానా" అని మెల్లిగా జవాబు చెప్పింది.

"చంపావు. ఎవర్ని చేసుకుంటావో కూడా తెలియకపోతే ఎలా? నీ నిర్ణయం చెప్పేముందు ఇంకోసారి ఆలోచించుకో" వసుధ సలహా ఇచ్చింది.

"నా నిర్ణయం ఎవరూ అడగటంలేదు. ఇంజనీరు సంబంధం స్థిరపడటం ఎంత అదృష్టమో, అలస్యమైన నాకెంతమంచి అవకాశం వచ్చిందో అంతే చర్చిస్తున్నారు. కట్నకానుకలు కూడా మా వాళ్లు అప్పుతేగలిగిన స్థాయిలో ఉంటే వాళ్లనించి సమాధానం అనుకూలంగా వస్తే తొందరలో ముహర్తాలు పెట్టించెయ్యాలని ఆలోచిస్తున్నారు. ఇవన్నీ నా ముందరే జరుగుతున్నాయంటే, ఈ విషయాలు నన్నూ ఆలోచించమనే అర్థంకదా!"

"కావచ్చు, కాని చేసుకునే వ్యక్తిని గురించి నీకేం తెలియనక్కరలేదా?"

"చేసుకున్నాక అదే తెలుస్తుంది. అయినా, నీలాగా అందరికీ పెళ్లికిముందే అన్ని విషయాలు ఎలా తెలుస్తాయి" చిరునవ్వు నవ్వింది శైలజ. శైలజ తన మనస్సుని తాను ఒప్పించుకుంటోందని అర్థమైంది వసుధకి. ఈ విషయంలో వాదాలవల్ల, చర్చలవల్ల ఫలితంలేదని తెలుసుకుంది.

అందరూ నీలాగ ఎందరికి తెలుస్తుందంటూరా! తనకిమాత్రం బావని గురించి ఏంతెలుసు. ఏ కొంచెం తెలుసనుకున్నా ఆరేళ్ల క్రితం సంగతులు, అవీ అమ్మావాళ్లు చెప్పేవే. ఇన్నేళ్లలో ఆ బావలో ఎలాంటి మార్పులు వచ్చాయో ఎలా తెలుస్తుంది? ఎదుటపడ్డా అడగగలదా? అడుగనిస్తారా? ఈ విషయాలన్నీ ఆలోచించి బుర్రపాడుచేసుకోవటం ఎందుకని ఆలోచించటం మానేసింది.

## నాగపూరు పరువు పోయింది

కమలాలనగానే ముందు నోట్లో నీ
తరువాత నాగపూర్ గుర్తుకు వ
ఇండియా మొత్తంలో నాగపూర్ మార్కె
లాఫలాలకు ప్రసిద్ధి. కమలాల సీజన్
పూర్‌కు ప్రతిరోజూ పదిహేనువేల బండ
వట. ఈ ఏడాది నుంచి నాగపూరు

ర్నూరి, కమలేశ్వర్, కొహల, అమరావతి, పంఢుర్న,
ంది. నార్కేడ్, కటోల్ పట్టణాలలో కూడా అధికా
కమ రులు కమలాఫలాల మార్కెట్టులు తెరిచారు.
నాగ దానిలో నాగపూర్ మోనోపలి కమలాఫలంలా
వచ్చే విడిపోయింది. ఇప్పుడు కేవలం రోజుకు నాలుగు
పాటు వందల బండ్లు మాత్రమే వస్తున్నాయట...

శైలజ పెళ్ళయిపోయింది ప్రతిక్షణం మేం మగపెళ్ళివారం అని గుర్తుచేస్తూ చేసుకుంటూ ఆడపెళ్ళివారిని అంగలార్పించారు. ఇది మగ పెళ్ళి వారి లక్షణం అని అందరూ సమర్థించినా, "ఈ రోజుల్లో కూడా ఇలా ప్రవర్తిస్తున్నారే, మళ్ళీ అంతా పెద్దపెద్ద డిగ్రీలు, హోదాలు ఉన్నవాళ్ళే, సభ్యతమాత్రం శూన్యం" అనుకోకుండా ఉండలేకపోయింది వసుధ.

అన్నాళ్ళకి శైలజ పండక్కివస్తే చూడడానికి వెళ్ళింది. శైలజలో పాత ఉత్సాహంగాని, కొత్తగా పెళ్ళయిన వాళ్ళ ఉండే ఆనందంకాని లేవెందుకనో అనుకుందిగాని ఏమీ అడగలేకపోయింది. ఇంట్లో వాళ్ళు మాత్రం "శైలజకి పెద్దరికం వచ్చింది. అత్తింటి కోడలు లక్షణాలు అబ్బాయి" మురిసిపోయింది. శైలజకి, తామిద్దరూ ఏకాంతంగా మాట్లాడుకునే అవకాశమే దొరకలేదు. ఉత్తరాలు రాసినా, అతి క్లుప్తంగా వచ్చే ఒకటీ అరా జవాబులు వసుధకి విసుగ్గానన్నా కలిగించాయి.

మళ్ళీ సంవత్సరానికి పురిటికి వచ్చింది. ఎముకలగూడుకి ఏడునెలల కడుపు. కళ్ళలో ప్రాణాలు, ఇదీ శైలజ రూపం. ఇంక ఆగలేక వసుధ ప్రశ్నల వర్షం కురిపించింది. శైలజ సంసారం సుఖమయంకాదు. పెళ్ళిలోను, తరువాత చెయ్యాల్సిన మర్యాదలు సరిగా చెయ్యలేదన్న అత్తగారి సాధింపు దినచర్యలో భాగం. అహంకారి అత్తగారు సాగితే అవకాశవాది, సాగలేకపోతే వేదాంతి మామగారు, అత్తమామల ఆజ్ఞలు పాటించటం, ఇంటిల్లి పాదికీ సేవలు చెయ్యటం కోడలువిధి అనిభావించే సంప్రదాయంగల కుటుంబం. "ఇదే నా అదృష్టం" అన్నీ చెప్పి పేలవంగా నవ్వింది శైలజ.

"మరి మీ వారు?" ఆశ్చర్యంగా అడిగింది.

"అదే సంప్రదాయానికి చెందిన వారేగా, ఇంకో మెట్టుపైనే ఉన్నారు. భార్య అన్న పదార్థం సంతోషంగా ఉండకూడదన్నది ఆయన మతం. తల్లిమాట జవదాటని సుపుత్రుడు."

"మీ బావగారు! తోటికోడలు వాళ్ళెలా ఉంటారా?" తననితాను అదుపులో పెట్టుకోవటం సాధ్యంకావటంలేదు వసుధకి. ఇలాంటి మనుష్యులు ఉంటారని కూడా నమ్మలేకపోతోంది.

"మా బావగారికి భార్య బొత్తిగా సంతోషించకూడదనే నియమంలేదు. ఆయన సంతోషపెట్టినప్పుడు పడచ్చు. ఇంక తోటికోడలంటావా, ముగ్గురు ఆడపిల్లల్ని వరసగా కన్నాక ఈ మాత్రం రక్షణ ఉండటం అదృష్టం అనుకుంటుంది ఆవిడ. అదీగాక నిరుడు ఆవిడకి కొడుకుపుట్టాడు. కనుక మా బావగారు ఆవిడపట్ల కొంత దయచూపిస్తారు. నీకింకో విషయం తెలుసా, మేం ఫస్టుక్లాసు, ఎ.సి.కంపార్ట్‌మెంట్లలో తప్ప ప్రయాణం చెయ్యం. పట్టుచీరలు తప్పకట్టం, కార్లలో తప్ప ఎక్కం. మా పుట్టింటివాళ్ళు ఈ స్థాయిలో మర్యాదలు జరపగలిగితేనే మమ్మల్ని పిలవాలి. మా ఇళ్ళకి ఎవరైనా రావాలన్నా ఇంతస్టేటస్‌వాళ్ళే అయివుండాలి. ఇక్కడికి వచ్చినాసరే నేను రిక్షాలు ఆటోఎక్కి ఎక్కడికీ వెళ్ళకూడదు. కారులోనో తప్పితే టాక్సీలోనో వెళ్ళాలి."

"ఇలా ప్రవర్తిస్తున్న వాళ్ళని మనుషులంటారా! రాక్షసులనాలిగాని" ఆవేశపడిపోయింది వసుధ.

## బర్మాలో దీపావళి

బర్మాలో దీపావళిని 'టాంజాజ్' అంటారు. గౌతమబుద్ధుడు పండుగదినాన జ్ఞానం పొందాడని వారి విశ్వాసం. దీపాలతో ఇళ్ళను అలంకరించి మనమాదిరిగా టపాసులు కాలుస్తారు.

## ఇంగ్లాండ్‌లో దీపావళి

ఇంగ్లాండ్‌లో 'గైఫాల్స్ డే' అనే పేరుతో దీపావళి పండుగను ఇంగ్లండ్ ప్రజలు ఇంటిముందు రంగురంగుల దీపాల్ని అలంకరించి ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు

## స్వీడన్‌లో దీపావళి

"లూసియా డే" అనే పేరుతో స్వీడన్ ప్రజలు దీపావళి పండుగను జరుపుకుంటారు. అవివాహిత స్త్రీలు శ్వేత వస్త్రాలు ధరించి, కిరీటాలు దాల్చి, ఆ కిరీటాలలో క్రొవ్వొత్తులు వెలిగించి వీధులలో పాటలు పాడుతూ నృత్యం చేస్తారు. నగరమంతా దీపాలను వెలిగిస్తారు.

"అలా అన్యాయంగా మాట్లాడకు. ఏ పురాణంలోగాని రాక్షసులెవరన్నా స్వంత భార్యల హింసించారా, కోడళ్లని వేధించారా? రాక్షసు మీద అభాండాలెయ్యకుపాపం. వీళ్లంతా మనుష్యులలోనే ప్రత్యేక జాతివాళ్లనాలి".

"ఇప్పుడుకూడా నీకు జోకులు, నవ్వు ఎలా వస్తున్నాయి. శైలజా నువ్వు సుఖంగా బతుకుతున్నాననుకుంటున్నావా, అసలిదీ ఒక బతుకేనా?" వసుధకి కోపం, దుఃఖం తన్నుకు వచ్చాయి.

"సుఖమా? అంటే ఏమిటి, ఎలా ఉంటుది? ఇంకా బతుకంటావా? ఊపిరి పీలుస్తున్నా, తింటున్నాను గనుక బతుకుతున్నట్టే లెక్క" శైలజ కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

"ఎందుకిలాంటి జీవితం, ఎవరికోసం ఈ సంసారం, విడిచిపెట్టివచ్చెయ్యి" ఆవేశంగా అంది.

"అమ్మయ్యో, అదంతతేలికా, అమ్మవాళ్లు హర్షిస్తారా, మా చెల్లెళ్లకి పెళ్లవుతుందా? నన్ను గురూ నానారకాలుగా పాడిచెయ్యరూ!" భయపడిపోయింది. "నువ్విలా బతుకుతుంటే ఎవరికైనా వస్తుందా? నీ జీవితం సంగతి నువ్వు చూసుకో ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటు ఎవరికీ భారంకాకుండా బతకగలవుకదా, నీకెందుకీ భయం!"

"బతకటం ఒక్కటే ముఖ్యం కాదుగా అందరూ నా మూలంగా దుఃఖపడుతుంటే, అవమానం పాలవుతుంటే నాకేం సుఖం ఉంటుంది అయినా నేనంతదూరం ఆలోచించటంలేదు.'

"ఇంకా ఎప్పుడు ఆలోచిస్తావు? పిల్లలు పుట్టుకొస్తుంటే ఇంకా బందీవైపోతావు."

"చూద్దాం, మంచిరోజులు రాకపోతాయా" నిట్టూర్చింది శైలజ. "అలాంటి మనస్తత్వం ఉన్నవాళ్లు మారతారా నీది మెట్టవేదాంతం తప్ప మంచితనం అని నాకు అనిపించటం లేదు" విసుక్కుంది వసుధ. "పోనీలేద్దూ ఎప్పుడైనా మంచి కబుర్లు చెప్పు. నాగొడవ ఎప్పుడూ ఉండేదే" తననుంచి తాను పారిపోడానికి ప్రయత్నిస్తున్న శైలజను చూస్తే జాలేసింది వసుధకి. శైలజకి ఆడపిల్ల పుట్టిందని రాస్తే వేడుకలు అలవాటులేదని, నెలలోపల పంపమని జవాబువచ్చింది. బావగారి కొడుకు పుట్టినప్పుడు పెద్దగా ఆర్భాటం చేసినవాళ్లు ఇలా అనారంటే తన కూతురికి ఎలాంటి ఆదరణ దొరుకుతుందో అర్థమైన శైలజ కళ్లనీళ్లు పెట్టుకుంది. "ఎంతైనా కన్నతండ్రి గాలికి వదిలెయ్యడు. మిగిలిన వాళ్లు ఏం అన్నా బాధపడకు". అంటూ ఇంట్లో అంతా ఓదార్చారు. ఇదంతా చూస్తే వీళ్లు అసలు పరిస్థితిని గ్రహించలేదా, ఒకవేళ గ్రహించినా వాళ్లని వాళ్లే మభ్యపెట్టుకుంటున్నారా అన్న అనుమానం వసుధకి వచ్చింది.

అప్పుడు వెళ్లటం మళ్లీ సంవత్సరానికి వచ్చింది. కన్నకూతుర్ని నిరాదరణ చేస్తుంటే పసిదాన్ని చీదరించి కొడుతుంటే భరించలేకుండా ఉన్నానని, అక్కడ ఉండలేను, వచ్చేస్తానని ఈసారి శైలజ తల్లిదండ్రులముందు బయటపడిపోయింది, ఏడ్చింది. పెద్దచెల్లెలికి పెళ్లి నిశ్చయమయేట్టుందని, ఇప్పుడు శైలజ ఇలాంటి నిర్ణయం తీసుకుంటే అదిచెడిపోతుందనీ, భర్తని వదిలేసిందనే అప్రదిష్ట భరించడం కష్టమనీ, ఆవేశంలో ఇప్పుడలా అనిపించినా తరువాత పశ్చాత్తాప పడాల్సివస్తుందనీ తలోకరకంగా చెప్పి పంపించారు. అక్కడ ఉండటం రానురాను దుర్భరమైపోతోందని తరువాత నాలుగైదు ఉత్తరాలు రాసింది. మధ్యలో వాళ్లన్నయ్య వెళ్లిబావగారితో మాట్లాడివచ్చాడన్నారు. "చెప్పింది శ్రద్ధగా, మౌనంగా విన్నాడు, మనం ఇంత చెప్పాకయినా మారకపోతాడా, ఆడపిల్ల భర్తని వదిలేసిందంటే అల్లరిపడిపోతాం. అయినా ఆ కోర్టులు, కేసులు మనవల్ల అయ్యేవా? మన ఇళ్లలో అలవాటున్నాయా? ఏదో ఆవేశం, నెమ్మదిగా వాళ్లేసద్దుకుపోతారు. మధ్యమధ్య ఎవరో ఒకళ్లం వెళ్లిచూసి వస్తుంటాం" శైలజ పుట్టింటివారి మాటల సారాంశం ఇది.

ఇన్నాళ్లలో రాని మార్పు ఇకముందెలావస్తుందని, భార్య భర్తని వదిలేస్తే అప్రదిష్ట అయితే భర్తేభార్యని వదిలేస్తే ఫరవాలేదా అనీ, ఇంకెన్నో ప్రశ్నలు అడగాలన్న ఆవేశం వచ్చినా అంతా తననే తిడుతారని వసుధ నోరు మూసుకుని ఊరుకుంది. ఆరునెలలైనాకాక ముందే ఈ వార్త వచ్చింది శైలజ చావుకి కేవలం భర్తవైపువాళ్లేనా, కారణం, తల్లిదండ్రులకి అందులో భాగంలేదా అనే ఆలోచన వసుధని తొలిచెయ్యసాగింది. రోజులు గడిచిపోతున్నాయి. శైలజ ఖర్మలు అయిపోయాయి. మళ్లీ వాళ్లింటికి వెళ్లాలనిపించలేదు వసుధకి. ఒకరోజు వసుధ ఇంటికి వచ్చేసరికి శైలజ అన్న మురళి హాల్లో కూర్చుని సుందరమ్మగారితో మాట్లాడుతున్నాడు వసుధని చూస్తూనే ఆవిడ.

"వసూ, శైలజ విషయం నీతో మాట్లాడాలని మురళి వచ్చాడు" అంది. ఇప్పుడే వస్తానని చెప్పి బాగ్‌లోపలపెట్టి, కాళ్లు కడుక్కుని హాల్లోక్కి వెళ్లింది. సుందరమ్మగారు ఇద్దరికీ కాఫీ యిచ్చి, వంటవేళయిందని వంటింట్లోకి వెళ్లింది. కొద్దిక్షణాలు ఇద్దరూ మాటల్లేకుండా కాఫీ తాగసాగారు. మురళి నెమ్మదిగా మాట్లాడటం ప్రారంభించాడు.

'శైలజ ఖర్మలకి వెళ్లివచ్చాం. అత్తగారు. భర్తవాళ్లు పైకి బాధపడుతున్నట్టు నటిస్తూనే. ఖర్మలు అయ్యాయనిపించారు. కోడలు బలవం



తంగా చచ్చిపోయిందన్న దిగులు వాళ్ళకి ఏ శానా ఉన్నట్టు నాకు తోచలేదు. చుట్టుపక్క వాళ్ళద్వారా నేను చాలా విషయాలు తెలుసు న్నాను. వాళ్ళే దానిని హింసించి చంపేశా వాళ్ళని ఊరికే వదిలిపెట్టకూడదు. చుట్టు క్కులవాళ్ళలో ఇద్దరు ముగ్గురు అవసరమై సాక్ష్యానికి కూడా వస్తామన్నారు. లాయర్ని క కాను. శైలజ రాసిన ఉత్తరాలేవన్నా ఉం ఆధారాలుగా పనికివస్తాయి, దాచమన్నారు. వ దగ్గరకొన్ని ఉన్నాయి. మీకుకూడా ఏవైనారా నాకిస్తారా అవి అడగాలని వచ్చాను" అని వ ధవైపు చూశారు. అతని ముఖంలో బాధ, క కన్పించాయి. వసుధకి కూడా శైలజ అత్తగా వాళ్ళని బజార్లో పెట్టాలని, వీలైతే ఆ భర్త జైల్లో పెట్టించాలని తీవ్రమైన కోరికవుం దానికి అవసరమైన సాయం ఏదైనా చేస్తుం కాని ఇది కేవలం వాళ్ళ తప్పుమాత్రమే అన్న ప్రశ్న మురళిని అడగనిదే మనః శాంతించేటట్టులేదు. ఈ అవకాశం తప్పి మళ్ళీ ఈ ప్రసక్తి రాకపోవచ్చును. ఇప్పు తన మనసులో భారాన్ని దింపుకోవాలని నిః యించుకుంది.

"నాకు రెండు మూడు ఉత్తరాలలో బః కంతో ఏదకక్తిగా ఉందని, పారిపోవాలని ఉంద రాసింది తప్ప వివరాలేంలేవు. మీకు పని వస్తాయంటే అవి ఇస్తాను. నాకొక సంగ అర్థంకావటంలేదు అడగవచ్చా?" మురళి ఆశ ర్యంగా చూశాడు.

"శైలజది హత్యా, ఆత్మహత్యా?"

"అదే తెలియటంలేదు. పక్కనున్నవాళ్ళ కూడా సరిగా చెప్పటంలేదు. ఆత్మహత్య అయినా కోడల్ని అలాంటి పరిస్థితికి తెచ్చినందుః వాళ్ళకి శిక్షపడేలా చెయ్యవచ్చునన్నారు లాయ రుగారు. అందుకే అన్ని ఆధారాలు, సాక్ష్యాల పోగుచేస్తున్నాను. ఇదేనా మీ సందేహం?"

"కాదు, చెప్తాను, ఇంతకీ శైలజ కూతురి ఏం చేశారు?"

"అక్కడేవుంది."

"వాళ్ళు సరిగ్గా చూస్తారా?"

"ఏమో" ఇబ్బందిగా చూశాడు.

"మరి కేసు జరిగితే పిల్ల సంగతి ఏమ తుంది? వాళ్ళు సరిగ్గా చూస్తారా? మీరు తీ కుని వచ్చిపెంచుతారా?"

"చూడాలి. ఆడపిల్ల, ఎన్నిచూడాలి, ఎం బాధ్యత, అయినా ఏదో ఒకటి చెయ్యాలి. వది లెయ్యంకదా. పిల్లనికూడా వాళ్ళు చంపే ని అమ్మగోలపెడుతోంది. అయినా పిల్లపో కి ఇంత అని డబ్బుగాని, వారసురాలు క వాటాగాని అడిగే వీలుందని అన్నారు. ఈ ు విషయంతేలాక ఆసంగతి చూడాలి."

ఈ విషయంలో అతనికి ఒక నిర్ణయం ఏదీలేదని, గోడమీదపిల్లివాటంగా మాట్లా తు న్నాడని గ్రహించింది. తను అడగదల కు న్నది అడగాలి. లేదా వెళ్ళిపోతానని అతం టే కూర్చోబెట్టటం సభ్యతకాదని నిశ్చయించుకు ంది.

"శైలజ చచ్చిపోవడానికి పూర్తిగా వాళ్ళే కారణమా? అందులో మన బాధ్యతలే ?" వసుధ ప్రశ్న వింటూనే మురళి ముఖంలో ఆవేశం పొంగింది.

"శైలజ చచ్చిపోవటానికి మనం బాధ్యు లమా? ఎవరైనా కన్నకూతుర్ని, తోడబుట్టిన చెల్లెల్ని చంపుకుంటారా? మీరనేదేమిటో మీకైనా అర్థమౌతోందా? ఆవేశాన్ని అణుచుకుంటూ అన్నాడు.

బాధపడకండి. నా ఆలోచనల్నే పైకి చెప్పు న్నాను. నా సందేహంకూడా ఇదే. శైలజ పెళ్ళి లోనే వాళ్ళ అహంకారం, మనల్ని తకువగా చూడటం చూశాం. అక్కడికి వెళ్ళాక శైలజ సుఖంగాలేదని కొన్నాళ్ళకే మనందరికీ తెలి సింది.


గర్భవతి అనే జాలికూడా చూపలేదు వాళ్ళు. సరైన తిండి వైద్యంలేకుండా శవాకారంలో పురి టికి వచ్చింది. అప్పుడైనా ఇక్కడే ఉంచు కుని, మందులిప్పించి ఆరోగ్యం కుదుటపడ్డాక పంపి స్తామని ఎవరైనా అనగలిగారా?"

"అలావీల్లేదంటే, ఇంక రావద్దంటే దాని కాపురం చెడకొట్టినవాళ్ళం మనమే అవుతాం, అందుకే ఏమీ అనలేకపోయాం."

"అలాంటి కాపురం ఎందుకు? రానవసరం లేదంటే, ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటూ బతికేదికదా?"

"ఇలాంటివి చెప్పటం తేలిక. అనుభవిస్తే గాని అర్థంకావు" అసహనంగా అన్నాడు.

"నిజమే! అనుభవిస్తేగాని తెలియవు. శైలజ అనుభవించింది. ఇంకవెళ్ళలేను. బతకలేను అంది. అయినా పంపించారు. ఎందుకని? లోకం అంటారా, ఇవాళ ఆ లోకం ఏం చేస్తుంది. శైలజని బతికిస్తుందా? శైలజని బతికిస్తుందా? శైలజ కూతుర్ని అనాథకాకుండా చేయగలదా? ఇంక పరువు అంటారా, ఆ పరువు శైలజ ప్రాణాన్ని నిలిపిందా? కోడలు నూతిలో పడిం దంటే వాళ్ళకి పోనిపరువు, కాపురం వదిలించి కూతుర్ని బతికించుకుంటే మీకు పోతుందా? ఇవన్నీ మనని మనం మోసం చేసుకోవటం కాదా? ఇప్పుడు మీరు కేసుపెడతారు. వాళ్ళు ఓడిపోతే వాళ్ళ దుర్మార్గం నలుగురికి తెలు స్తుంది. ఒకవేళ ఏకారణంగా గాని వాళ్ళు గెలిస్తే అప్పుడేమవుతుంది? శైలజ కూతుర్ని ఎవరు ఎలా చూస్తారు? శైలజ బతికి ఉన్నప్పుడే, ఈ సంసారం వద్దు అన్నప్పుడే ఈ ఆధారా లతో, సాక్ష్యాలతో విడాకులు ఇప్పిస్తే, కొన్నాళ్ళు తను మానసికంగా, ఆర్థికంగా కుదుటపడే



దాకా సహాయంచేస్తే శైలజ బ్రతికేది,
పసిపిల్లకి తల్లి ఉండేదికాదా, అడిగినా
కాశం శైలజకి ఇవ్వలేని మనకి శైలజ చావ
బాధ్యతలేదా? చావడానికి వాళ్లు అంత
కాశం కల్పిస్తే, బతకడానికి మనం రవ
తైనా సహాయం చెయ్యకపోవడం నేరంక
అనేదే నా సందేహం" ఆఖరివాక్యాన్ని ఒ
లికింది వసుధ.

మురళి ముఖంలో నెత్తురుచుక్కలేకుం
పోయింది. ఒకక్షణంలో తేరుకుని, "ఈ
స్థితి మీలాంటివాళ్లకి అర్థంకాదు. ఎందు
టే పెళ్లి మీకొకసమస్యకాదు. మీ బావగా
అమెరికానుంచి రాగానే మీ పెళ్లి జరుగు
దని విన్నాను. అందుకే మీరు అన్నీ అను
లంగానే తప్ప మరోలా ఆలోచించలే
అన్నాడు.

"క్షమించండి. ఇక్కడా మీరు పొరపడ్డా
ఈ పరిస్థితిని అన్ని వైపులనించి ఆలోచి
గలిగాను గనకనే నాకీ విషయాలుతోచా
ఇక సమస్య అంటారా, నా దృష్టిలో పెళ్లిగా
సంసారంగానీ సమస్యకాకూడదు. వాటికి సం
ధించిన సమస్యలేవైనా వస్తే మనమే పరిష్కా
రాన్ని వెతుక్కోవాలి. వెతుక్కుంటే పరిష్కారం
దొరుకుతుందనే నా విశ్వాసం. ఆ పరిష్కారం
చావు మాత్రం కాకూడదు. ఇంక నా సంగతి
అంటారా, మా బావకి, నాకు పెళ్లికావటం
లేదు. ఆశ్చర్యపోకండి. నాలుగు రోజుల క్రితం
నాకే మా బావదగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.
తన కొలీగ్‌ని పెళ్లిచేసుకోవాలనుకుంటున్నాననీ,
అక్కడ జీవితానికి, వాళ్ల ఉద్యోగాలకీ, మన
స్తత్వాలకీ ఈ నిర్ణయం తగినదని వివరిస్తూ
ఉత్తరం రాశాడు. నన్ను బాధపెట్టకూడదనీ,
తనని సరిగ్గా అర్థంచేసుకోవాలనే ఉద్దేశ్యంతో
ఈ విషయం నీకే ముందుగా రాస్తున్నాననీ
మా బావరాశాడు. ఈ విషయాన్ని మా వాళ్ల
కి నేనే చెప్పాలి. ఏదో వాళ్ల ఏడుపువాళ్లేడు
స్తార్లే అనికాకుండా, నాకొక విలువని, గౌర
వాన్ని ఇచ్చి ఒక మిత్రుడిలా తన విషయం
స్వయంగా రాసిన బావని ఎవరూ మోసగాడు,
దుర్మార్గుడు అని అనుకోకుండా ఎలా చెప్పాలా
అని ఆలోచిస్తున్నాను. ఇవాళో రేపో చెప్పే
స్తాను."

"మరి మీకు బాధగా లేదా అనుకున
సంబంధం తప్పిపోయినందుకు?"

"నాకేం తెలియదు. నేనెప్పుడూ ఈ పె
గురించి గొప్పగా ఊహించుకోలేదు ఏమీ తె
సుకోకుండా ఎలా పెళ్లిచేసుకోవాలని మాత్రమే
ఆలోచించేదాన్ని, అసలు పెళ్లంటే ఎలాం
వ్యక్తిని చేసుకోవాలని ఇప్పుడు ఆలోచించాలి
మాట పూర్తికాగానే లేచివెళ్లి ఉత్తరాలు తెచ్చి
ఇచ్చింది. మురళి వస్తానని లేచాడు. గేటుద
కా వెంట నడిచింది. అక్కడ ఒక్క మా
మాత్రం చెప్పకుండా ఉండలేకపోయింది
"శైలజ కూతుర్ని అనాధని చెయ్యకండి వీ
చిన్న చెల్లెళ్లిద్దరికీ ఎలాంటి పరిస్థితి ఎదురైనా
బతకాలని, సమస్యలని ఎదుర్కోవాలని నేర్పండి
ఏ పరిస్థితులు ఎదురైనాసరే ఆడపిల్లలకి
ధైర్యంగా బతకడానికి సాయంచెయ్యండి, పెళ్లి
చెయ్యకపోయినా ఫరవాలేదు."

*

## చైనాలో దీపావళి

చైనాలో దీపావళి పండుగను "నాయుమ్ హూచా" అనే పేరుతో జరుపుకుంటారు. భారతదేశంలో మార్వాడీలు ఈ పండుగ సందర్భంగా "శుభ్ లాభ్" అని ఎలా రాస్తారో అదే అర్థం వచ్చేట్లు చైనీయులు తన గృహాల సింహద్వారాలపై వ్రాస్తార చైనీలు కర్రల చివర దీపాలు వు పైకి దివిటీలు మాదిరి చూపు అలాచేయడం వలన పితృ లకు మార్గదర్శనం చేయ మని వారు విశ్వసిస్తారు.

## ఇజ్రాయిల్ లో దీపావళి

ఇజ్రాయిల్ లో దీపావళిని "హనుక్కా" అనే పేరుతో పిలుస్తారు. ఇరవై ఒక్క శతాబ్దాలకు పూర్వం. "మెకబీస్" అనే యోధుడు దేశస్వాతంత్ర్యం కోసం పోరాటం జరిపి జైళ్ళలో వున్న రాజకీయ ఖైదీల్ని విడిపించాడు. ఈ సంఘటనను పునశ్చరణచేసుకుంటూ ప్రతి సంవత్సరం ఇజ్రాయిల్ లో దీపావళిని జరుపుకుంటారు. ఇజ్రాయిల్ రాజధానిని దీపాలతో అలంకరిస్తారు. 'ఏమగు'ను భక్తి శ్రద్ధలతో పూజించడం ఒకవిశేషం.

## జపాన్‌లో దీపావళి

జపాన్‌లో "తరోనషుఫ్" అనే పేరుతో పిలువబడే దీపావళి పండుగను రెండు రోజులు జరుపుకుంటారు. జపాన్‌లోని పింటో మతస్థులు ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుతారు. పండుగ సందర్భంగా రంగులతో అలంకరించిన పడవల్లో షికార్లకు వెళ్ళడం వారి ఆచారం. కాగితాలతో లాంతర్లు తయారుచేసి క్రొవ్వొత్తులు వెలిగిస్తారు.